RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ | సంపుటి : 20 | సంచిక : 272 | పబ్లిషర్ : కొక్కురవికుమార్ | మంగళవారం, ఆగస్టు, 18, 2026 | పేజీలు : 4 | వెల : రూ. 1 - 00

### కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ పథకాలు కొనసాగుతాయి : మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్: కళ్యాణ లక్ష్మి –– షాదీ ముబారక్ పథకాలు ఖచ్చితంగా కొనసాగుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కోర్టులో సమ ర్థవంతంగా పోరాడి, ఈ పథకాన్ని అమలు చేస్తామని ఆయన మీడియా సమావేశంలో అన్నారు. కల్యాణ లక్ష్మి విషయంలో నాలుగైదు సార్లు అవకాశం ఇచ్చినా కౌంటర్ ఫైల్ చేయకపోవడానికి గల కారణం న్యాయవాదుల తప్పా, అధికారుల తప్పా తెలిసిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో బీఆర్ ఎస్ అనవసర రాద్ధాంతం చేస్తుందని మండిపడ్డారు.కాగా, కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

### విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్.. దేశంలోనే తొలిసారి: మంత్రి వివేక్

మెదక్, ఆగస్టు 17: దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందన్నారు.

### ఉజ్జైన్ మహాకాళేశ్వరాలయానికి భారీగా పోటెత్తిన భక్తులు..

## తొక్కిసలాటలో పలువురికి గాయాలు



**లక్నో,ఆగస్టు 17:**మధ్యప్రదేశ్‌లోని ఉజ్జైన్‌లో ఉన్న దేవాలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. దైవ దర్శనానికి భక్తులు పోటెత్తడంతో ఈ ఘటన జరిగింది. పోలీసులు స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. మధ్యప్రదేశ్, ఉజ్జైన్‌లో ప్రసిద్ధ మహకాళేశ్వర ఆలయ ప్రాంగణంలోనే శ్రీ హరసిద్ధి మాతా శక్తిపీఠ్ టెంపుల్, శ్రీ బడా గణేష్ మందిర్ పరిధిలో సోమవారం ఉదయం ఈ ఘటన జరిగింది. ఇక్కడే నాగచంద్రేశ్వర ఆలయం కూడా ఉంది. శ్రావణ సోమవారం కావడంతో నాగచంద్రేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. అయితే, అక్కడ ఏదో విద్యుత్ షాక్ తగిలింది అనే ప్రచారం జరగడంతో ఒకరినొకరు తోసుకున్నారు. దీంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో కొందరు భక్తులు కిందపడిపోగా, మరికొందరు వారిని తొక్కుకుంటూ వెళ్లారు. అలా, పలువురు భక్తులకు గాయాలైనట్లు తెలుస్తోంది. కింద పడిన వారిని ఇతరులు తొక్కుకుంటూ వెళ్లారే తప్ప సాయం కూడా చేయలేదని కొందరు సాక్షులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, ఇతర అధికారులు అక్కడికి చేరుకున్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. భక్తుల్ని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు, సిబ్బంది చాలా శ్రమించాల్సి వచ్చింది. గాయాలపాలైన వారిని అధికారులు స్థానిక ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఎలాంటి ఉద్రిక్త పరిస్థితి లేదని పోలీసులు తెలిపారు. అయితే, ఉదయం జరిగిన తొక్కిసలాట ఘటనపై ఆరా తీస్తున్నారు. బాధితుల్లో పలువురు స్త్రీలు కూడా ఉన్నారు. ఒక వ్యక్తి కాలికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. అంతకుముందు బిహార్‌లోని ఒక ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో ఏడుగురు మరణించిన సంగతి తెలిసిందే.

## ఏపీ మండలిలో ‘డీఎస్సీ’ రగడ..

## బొత్సకు అచ్చెన్నాయుడు కౌంటర్



**అమరావతి,ఆగస్టు 17:**గత ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులకు ‘మెగా డీఎస్సీ’ ఇస్తామని ఆశలు రేపి, చివరికి ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా మోసం చేసిన వైసీపీకి ఇప్పుడు డీఎస్సీ నియామకాల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన బొత్స సత్యనారాయణ, నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుని ఇప్పుడు మండలిలో డీఎస్సీపై నీతులు చెప్పడం సిగ్గుచేటని ఆయన ఘాటుగా విమర్శించారు. సోమవారం ప్రారంభమైన ఏపీ శాసనసభ వర్షాకాల సమావేశాల తొలిరోజే శాసనమండలి ‘మెగా డీఎస్సీ–2025’ అంశంతో దద్దరిల్లింది. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. అయితే, మండలి చైర్మన్ కె. మోషేను రాజు వాయిదా తీర్మానాన్ని తిరస్కరించి, ప్రశ్నోత్తరాలు చేపట్టారు. ఈ అంశంపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. చైర్మన్ నిర్ణయంతో ఏకీభవించని వైసీపీ సభ్యులు, సభా కార్యకలాపాలను నినాదాలు చేశారు

## ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దు

## 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు

*22ఏలో ఉందని దరఖాస్తు తిరస్కరించొద్దని ఆదేశం*

*భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలన*

*రికార్డులు పూర్తిగా తనిఖీ చేసి నిర్ణయం తీసుకోవాలని ఆదేశం*



**హైదరాబాద్,ఆగస్టు 17:**22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు భూములు చేరుతున్న అంశంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22ఏను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. 22ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతోనే దరఖాస్తును తిరస్కరించవద్దని మంత్రి సూచించారు. అసలు ఆ భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలించాలని చెప్పారు. సంబంధిత రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములను కాపాడాలని సూచించారు. నిషేధిత భూముల అంశంపై రాష్ట్ర సచివాలయంలో మంత్రిపొంగులేటి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్ట్రార్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులు, ఫిర్యాదులపై అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలపై ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు త్వరలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. 22ఏ భూముల విషయంలో నిబంధనల పేరుతో ప్రజలకు అనవసర ఇబ్బందులు కలిగించకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.

## కేబీఆర్ పార్కు చుట్టూ కొత్త మార్పులు..

## 7 అండర్‌పాస్‌లు.. 7 ఫ్లైఓవర్లు




**హైదరాబాద్,ఆగస్టు 17:**హైదరాబాద్: కేబీఆర్ పార్కు చుట్టూ ‘హెచ్––సిటీ’ ప్రాజెక్టులో భాగంగా రూ. 1,090 కోట్లతో చేపట్టనున్న పనులు రెండు ప్యాకేజీల్లో జరుగుతాయని నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్ ఆదివారం ప్రకటించారు. ఇందులో భాగంగా ఆరు జంక్షన్లలో ఏడు చోట్ల అండర్‌పాస్‌లు,మరో ఏడు చోట్ల ఫ్లైఓవర్లు కానున్నాయని పేర్కొన్నారు. ఈ పనుల నేపథ్యంలో అమలు చేస్తున్న వన్–– వే మంగళవారం నుంచి అమలులోకి వస్తుందని ప్రకటించారు. రెండేళ్ల పాటు కొనసాగే ఈ పనుల నేపథ్యంలో వాహన చోదకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్యాకేజీ–1(3 జంక్షన్లు) (జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్, ముగ్ధ) కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్––ముగ్ధ జంక్షన్ల వద్ద: జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి క్యాన్సర్ హాస్పిటల్ వైపు నేరుగా వెళ్లే ట్రాఫిక్ కోసం కేబీఆర్ ఎంట్రన్స్ వద్ద 330 మీటర్ల పొడవుతో రెండు లైన్ల అండర్‌పాస్.

పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళుతూ కుడిపైపు తిరిగే వాహనాల కోసం కేబీఆర్ పార్కు ఎంట్రన్స్ వద్ద 900 మీటర్ల పొడవుతో మూడు లైన్ల ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్. కేబీఆర్ ఎంట్రన్స్ నుంచిపంజాగుట్ట వైపు నేరుగా వెళ్లే ట్రాఫిక్ కోసం ముగ్ధ జంక్షన్ వద్ద 260 మీటర్ల పొడవుతో మూడు లైన్ల అండర్‌పాస్.జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ వద్ద: రోడ్ నం.45 జంక్షన్ నుంచి కేబీఆర్ పార్కు ఎంట్రన్స్, యూసుఫ్‌గూడ వైపువెళ్లే, అక్కడ కుడిపైపు తిరిగే ట్రాఫిక్ కోసం 740 మీటర్ల ‘వై ఆకారపు’(4/3/2 లేన్ల) అండర్‌పాస్. కేబీఆర్ పార్క్ఎంట్రన్స్ నుంచి రోడ్ నం. 36 వైపు నేరుగా వెళ్లే ట్రాఫిక్ కోసం 745మీటర్ల పొడవుతో నాలుగు లైన్ల లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్. యూసుఫ్‌గూడ వైపునుంచి రోడ్ నం.45 వైపు నేరుగా వెళ్లే ట్రాఫిక్ కోసం 770 మీటర్ల పొడవుతో రెండు లైన్ల సెకండ్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పై

## కావాలనే కుట్ర..!


### హరీష్ రావు కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్,ఆగస్టు 17:**కల్యాణలక్ష్మి, షాది ముబారక్ పై కావాలనే కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియా చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికా రంలోకి వచ్చిన తరవాత కూడా వైఎస్ పథకాలను కొనసాగించామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై సమగ్రవిచారణ జరిపి, తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సోమవారం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ, “ముఖ్యమంత్రి నివాసానికే ఈ పరిస్థితి ఎదురైతే, ఇక సామాన్య ప్రజల గతి ఏమిటి?” అని ప్రశ్నించారు. అసలు ఏ ప్రాతిపదికన ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చారో విచారణ జరపాలని, ఆ జాబితాలో ఉన్న ఆస్తులు పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాకు సంబంధించి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం రావడం లేదని ఆయన విమర్శించారు.

## నీట్ యూజీ 2026 ప్రశ్నాపత్రం లీక్..

## ఎన్‌టీఏ నుంచి 50 మంది తొలగింపు



**న్యూఢిల్లీ,ఆగస్టు 17:** దేశంలో పరీక్షల నిర్వహణ వ్యవస్థలో మూలమట్టంగా సంస్కరణలు చేపడుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ), అందులో భాగంగా ఇప్పటివరకు 50 మందికి పైగా సిబ్బందిని విధుల్లో నుంచి తొలగించినట్లు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సోమవారం తెలిపింది. దాంతోపాటు కీలక నాయకత్వ హోదాల్లో అనుభవజ్ఞులైన నిపుణులను నియమించుకుంటున్నట్లు వెల్లడించింది. ఇటీవల జరిగిన యూజీసీ–నెట్ పరీక్షలోని మూడు సబ్జెక్టుల ప్రశ్నాపత్రాల్లో తీవ్ర తప్పులు దొర్లడంతో ఆయా పరీక్షలను మళ్లీ నిర్వహిస్తామని ఎన్‌టీఏ ప్రకటించిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. వైద్య విద్యా ప్రవేశాలకు ఉద్దేశించిన నీట్–యూజీ 2026 పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో పరీక్షను రద్దు చేసిన కొన్ని నెలల వ్యవధిలోనే ఎన్‌టీఏ ఈ చర్యలకు ఉపక్రమించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఉన్నత విద్యా కార్యదర్శి, ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ సహా ఇతర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారని విద్యా మంత్రిత్వ శాఖ ‘ఎక్స్’ వేదికగా పేర్కొంది. ఇటీవల తలెత్తిన సమస్యల నేపథ్యంలోమొత్తం పరీక్షల వ్యవస్థను సంస్కరించేందుకు ఎన్‌టీఏ చేపడుతున్న చర్యలను అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. ఈ క్రమంలోనే సంస్థ నుంచి 50మందికి పైగా ఉద్యోగులను తొలగించినట్లు మంత్రికి తెలిపారనిస్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, సీఐఎస్ఓ, జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్ వంటి 10 నూతన నాయకత్వ పదవులకు ప్రకటన ఇచ్చామని, త్వరలోనే వారి నియామకం పూర్తవుతుందని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. సైబర్ సెక్యూరిటీ, సైకోమెట్రిక్స్, క్వశ్చన్ పేపర్ డిజైనింగ్ తదితర ప్రత్యేక విభాగాల్లో ప్రైవేట్ రంగం నుంచి నిపుణులను ఎన్టీఏ ఆహ్వానిస్తోంది.

## పశ్చిమ బెంగాల్‌లో అగ్నిప్రమాదం.. ఏడుగురు సజీవదహనం



**కోల్‌కతా,ఆగస్టు 17:** పశ్చిమ బెంగాల్‌లోని బీర్భూమ్ జిల్లా తారాపీఠ్‌లో సోమవారం తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఓ నాలుగు అంతస్తుల హోటల్‌లో సోమవారం ఉదయం సుమారు 4.30––5 గంటల సమయంలో మంటలు చెలరేగాయి.

ప్రమాద సమయంలో పలువురు భక్తులు నిద్రలో ఉండగా.. అందులో ఏడుగురు సజీవదహన మయ్యారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకు న్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చి బాధితులను రక్షించారు. క్షతగాత్రులను రాంపూర్‌హాట్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు.

షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉండొచ్చని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. దర్యాప్తు చేపట్టారు

## ఎమ్మెల్యేగా ప్రశాంత్ కిషోర్

## ప్రమాణ స్వీకారం



బీహార్ : జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ సోమవారం బీహార్ శాసనసభలో స్పీకర్ ప్రేమ్ కుమార్ సమక్షంలో బంకిపూర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆగస్టు 3న జరిగిన ఎన్నికల అరంగేట్రంలో, కిషోర్ బీహార్‌లోని ప్రతిష్టాత్మక బంకిపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో విజయం సాధించారు. 1995 నుండి ఈ స్థానాన్ని కలిగి ఉన్న బిజెపికి ఆయన గట్టి దెబ్బ కొట్టారు. 64,151 ఓట్లు సాధించిన ఆయన, బిజెపికి చెందిన నీరజ్ కుమార్‌ను 19,324 ఓట్ల తేడాతో ఓడించారు.

# సంపాదకీయం

## సమాజానికి చీడలా..డ్రగ్స్ మహమ్మారి !

ఉడ్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించు కోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచే యాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చా నని బెంగళూరుకు చెందిన కౌశిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు. తెలంగాణ లో గతంలో సినీ రంగాన్ని కూడా మాదకద్రవ్యాల కేసు ఓ కుదుపు కుదిపింది. కానీ ఆ కేసు ఆచూకీ లేకుండా పోయింది. వీటిని ఇలాగే వదిలేస్తే రేపు సమాజానికి సవాల్‌గా మారుతుందని గుర్తించాలి. ఉడ్తా పంజాబ్ కాదు..ఉడ్తా తెలుగు రాష్ట్రాలుగా మారినా ఆశచర్యం లేదు.

పబ్లిషర్ : కొక్కు రవికుమార్

# అడుగుకో అవినీతి తిమింగళం!

హైదరాబాద్, : :హైదరాబాద్ జలమండలి జనరల్ మేనేజర్ కుమార్ నివాసాలపై జరిగిన ఏసీబీ దాడులు, అక్కడ బయటపడిన రూ. 100 కోట్ల అక్రమ ఆస్తుల ఉదంతం నగరంలో అవినీతి ఏ స్థాయిలో వేళ్లూను కుందో మరోసారి నిరూపించింది. నెలకు లక్షన్నర రూపాయల పరిమిత జీతం తీసుకునే ఒక ప్రభుత్వ ఉద్యోగి, కొద్ది సంవత్సరాల వ్యవధిలోనే ఇంతటి భారీ సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించగలిగారనే ప్రశ్న సామాన్యుడిని విస్మయానికి గురిచేస్తోంది. హైదరాబాద్ మహానగర పరిధిలోని ప్రభుత్వ శాఖలైన జీహెచ్‌ఎంసీ, జలమండలి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ , టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అవినీతి అనేది ఒక సమాంతర ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందింది. లంచాల రూపంలో వస్తున్న ఈ అక్రమ సొమ్మంతా మెట్రో నగర శివార్లలోని రియల్ ఎస్టేట్ రంగంలోకి అడ్డూఅదుపూ లేకుండా ప్రవహిస్తోంది. ఐటీ కారిడార్‌లోని విలాసవంతమైన గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్లు, రీజినల్ రింగ్ రోడ్డు పరిసరాల్లోని వందలాది ఎకరాల ల్యాండ్ బ్యాంకులు మెజారిటీ భాగం ఇలాంటి కలుషిత సంపాదనతోనే కొనుగోలు చేస్తున్నారు. నిజాయితీగా సంపాదించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు లేదా వ్యాపారవేత్తల కంటే, ఇరుకు గదుల్లో కూర్చునే అవినీతి ప్రభుత్వ అధికారులే నేడు రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను శాసిస్తూ ధరలను కృత్రిమంగా పెంచుతున్నారు. అక్రమార్కుల ను పట్టుకోవడానికి ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ కేసుల పర్యవసానాలు శూన్యంగా మారుతున్నాయి. ఇటీవల వెలువడిన గణాంకాల ప్రకారం, తెలంగాణ ఏసీబీ నమోదు చేస్తున్న కేసుల్లో నిందితులకు కోర్టుల ద్వారా శిక్షలు పడుతున్న రేటు అత్యంత నిరాశాజనకంగా ఉంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో శిక్షల శాతం కేవలం 20 నుండి 25 శాతం లోపే ఉంటోంది. అంటే, పట్టుబడిన ప్రతి పది మంది అవినీతి అధికారుల్లో కనీసం ఏడుగురు చట్టంలోనిలోపాల ద్వారా క్లీన్ చిట్‌తో బయటకు వస్తున్నారు లేదా కేసులను దశాబ్దాల పాటు సాగదీసి సాక్ష్యాలు లేకుండా చేస్తున్నారు. ఈ సేఫ్ ఎగ్జిట్ భరోసాయే అధికారులను మరింతగా బరితెగించేలా చేస్తోంది.ఈ వైఫల్యానికి ప్రధాన కారణం ఏసీబీ దర్యాప్తులో కనిపిస్తున్న లోపాలు . పక్కా సాక్ష్యాధారాలను కోర్టుల ముందుంచలేకపోవడమే. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఆస్తుల విలువను కట్టేటప్పుడు దర్యాప్తు అధికారులు మార్కెట్ విలువను కాకుండా పాత రిజిస్ట్రేషన్ విలువను ప్రామాణికంగా తీసుకోవడం నిందితులకు మేలు చేస్తోంది. బెనామీల పేరిట ఉన్న ఆస్తులకు, సదరు అధికారికి ఉన్న ఆర్థిక సంబంధాలను చట్టబద్ధంగా నిరూపించడంలో విఫలమవుతోంది. దీనికి తోడు, కేసు నమోదైన తర్వాత చార్జ్‌షీట్ దాఖలు చేయడానికే ఏసీబీకి సంవత్సరాల సమయం పడుతుండటంతో కీలక సాక్ష్యాలు కనుమరుగవుతున్నాయి. పట్టుబడిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో మరియు న్యాయస్థానాల్లో విచారణ జరపడానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు రావడంలో జరుగుతున్న జాప్యం అవినీతి నిరోధక చట్టం ఆత్మను దెబ్బతీస్తోంది. ఉన్నతాధికారుల, రాజకీయ నాయకుల అండదండలు ఉన్న లంచగొండులకు ఈ శాంక్షన్లు రాకుండా తెరవెనుక పెద్ద ఎత్తున లాబీయింగ్ సాగుతుంది. ఒకవేళ ఏసీబీ గట్టిగా ప్రయత్నించి సస్పెండ్ చేయించినా, కేవలం కొన్ని నెలల వ్యవధిలోనే వారు ట్రిబ్యునళ్లు లేదా కోర్టుల నుండి స్టేలు తెచ్చుకుని, తిరిగి అదే శాఖల్లో కీలకమైన పోస్టుల్లో కొలువుదీరుతున్నారు. జలమండలి కేసులోనూ గతంలో ఇలాంటి అనుభవాలే వెలుగుచూశాయి. అవినీతి అధికారులు తమ సంపాదనను కేవలం నగదు రూపంలో కాకుండా, ఇతర దేశాల్లో పెట్టుబడులు, క్రిప్టో కరెన్సీ లేదా సుదూర ప్రాంతాల్లో బినామీల పేరుతో భూములుగా మారుస్తున్నారు. ఏసీబీ వద్ద ఉన్న పాత తరం దర్యాప్తు పద్ధతులు ఈ ఆధునిక వైట్ కాలర్ నేరాలను ఛేదించలేకపోతున్నాయి. ఫోరెన్సిక్ ఆడిటింగ్ మరియు డిజిటల్ ఎవిడెన్స్ సేకరణలో ఏసీబీ బలోపేతం కాకపోవడం వల్ల, కోర్టుల్లో నిందితుల తరపు న్యాయవాదులు సాంకేతిక కారణాలతో కేసులను కొట్టివేయించగలుగుతున్నారు. దీనివల్ల పట్టుబడటం అనేది ఒక చిన్న ప్రమాదం మాత్రమే, శిక్ష పడటం అసాధ్యం అనే భావన అవినీతి తిమింగలాల్లో బలపడింది. ఏసీబీ కేవలం దాడుల నాటి హంగామాకే పరిమితం కాకుండా, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా ఏడాది లోపే నిందితుల ఆస్తులను జప్తు చేసే అధికారాలను పొందాలి. పట్టుబడిన వెంటనే ఆస్తులను ప్రభుత్వ పరం చేసే విధానం వస్తేనే భయం మొదలవుతుంది. ఏసీబీకి స్వయంప్రతిపత్తి కల్పించడంతో పాటు, ప్రాసిక్యూషన్ విభాగాన్ని అత్యున్నత స్థాయి న్యాయ నిపుణులతో బలోపేతం చేయాలి. అప్పుడే, లక్షల్లో జీతం ఉండి కోట్లలో ఆస్తులు కూడబెట్టే అధికారుల అక్రమ దాహానికి బ్రేకులు పడతాయన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## అనంతలో తమ్ముళ్ల మధ్య లుకలుకలు?



అనంతపురం: ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అంతర్గత రాజకీయాలు రోజురోజుకు చర్చనీయాంశంగా మారుతున్నాయి. పార్టీ అధిష్టానం నాయకులంతా కలిసి పనిచేయాలని సూచిస్తున్నప్పటికీ, స్థానిక స్థాయిలో మాత్రం వర్గపోరు తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. ముఖ్యంగా నామినేటెడ్ పదవుల నియామకాల తర్వాత కొన్ని నియోజకవర్గాల్లో నేతల మధ్య విభేదాలు మరింత స్పష్టంగా బయటపడుతున్నాయని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఈ విభేదాలు ఇప్పుడు బహిరంగ చర్చకు దారితీశాయి. మార్కెట్ యార్డ్ కమిటీ చైర్‌పర్సన్‌గా పల్లవి బాధ్యతలు చేపట్టిన తర్వాత స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలు కనిపిస్తున్నాయి. మొదట్లో ఆమె సిట్టింగ్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు సన్నిహితంగా వ్యవహరించారని, ఆ కారణంగానే ఆమెకు పదవి లభించిందనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వినిపించింది.అయితే తరువాత పరిస్థితులు మారిపోయాయి. కొన్ని వ్యవహారాల్లో ఎమ్మెల్యేకు, చైర్‌పర్సన్‌కు మధ్య అభిప్రాయ భేదాలు వచ్చినట్టు ప్రచారం సాగుతోంది. ఇదే సమయంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరితో పల్లవి దగ్గరయ్యారనే చర్చ రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది. దీంతో స్థానికంగా రెండు వర్గాల మధ్య పోటీ వాతావరణం మరింత పెరిగిందని అంటున్నారు.ఈ పరిణామాలను గమనించిన ఎమ్మెల్యే వర్గం మార్కెట్ యార్డ్ కమిటీలోని ఇతర సభ్యులను తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. కమిటీ కార్యకలాపాలు కూడా రెండు వర్గాల ప్రభావంతో సాగుతున్నాయని చెబుతున్నారు. సభ్యులు, చైర్‌పర్సన్ మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సమావేశాలు, కార్యక్రమాలు కూడా సక్రమంగా జరగడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికే ఇష్టపడని పరిస్థితి ఏర్పడిందని స్థానిక నేతలు అంటున్నారు.మరోవైపు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి వచ్చే ఎన్నికల్లో తిరిగి పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. అధికారికంగా ఆయన ఎలాంటి ప్రకటన చేయకపోయినా, తన అనుచరులతో సమావేశాలు నిర్వహించడం, స్థానికంగా అసంతృప్తిగా ఉన్న నేతలను దగ్గర చేసుకోవడం వంటి పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత ఎన్నికల్లో టికెట్ ఆశించిన ఆయనకు అవకాశం రాకపోవడం, తర్వాత నామినేటెడ్ పదవి కూడా దక్కకపోవడం ఆయన వర్గంలో అసంతృప్తిని పెంచిందని భావిస్తున్నారు.ఈ పరిస్థితులు ఎమ్మెల్యే వర్గానికి అసహనాన్ని కలిగిస్తున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇరువర్గాల మధ్య విభేదాలు రోజు రోజుకూ తీవ్ర రూపం దాలుస్తుండటంతో పార్టీ కార్యకర్తలు కూడా అయోమయంలో పడుతున్నారని అంటున్నారు. సీనియర్ నేతలు ఇప్పటివరకు జోక్యం చేసుకోకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఈ అంతర్గత విభేదాలు భవిష్యత్తులో పార్టీపై ప్రభావం చూపే అవకాశముందని స్థానికంగా చర్చ జరుగుతోంది. పార్టీ అధిష్టానం సమయానికి స్పందించి నాయకుల మధ్య సమన్వయం తీసుకురాకపోతే ఎన్నికల సమయానికి సమస్య మరింత పెద్దదయ్యే అవకాశముందని పరిశీలకులు భావిస్తున్నారు

## ఇండియాలో 4 శాతమే పెరుగుదల..!



న్యూఢిల్లీ, : పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొంది. హర్మూజ్ మూసివేతతో గల్ఫ్ నుంచి యురోపియన్ యూనియన్‌తోపాటు ఆసియాలోని వివిధ దేశాలకు ఇంధన సరఫరా ఆగిపోయింది. దీంతో చాలా దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. అయితే ఇరాన్ శత్రు దేశాలు మినహా మిగతా ఓడలు వెళ్లడానికి అనుమతి ఇచ్చింది. అయితే హర్మూజ్‌లో ట్రాఫిక్ కారణంగా నౌకల ప్రయాణం క్లిష్టంగా మారింది. దీంతో చాలా దేశాలు చమురు ధరలు పెంచాయి. యుద్ధం ప్రారంభమైన రెండు నెలల తర్వాత భారత్ కూడా ఇంధన ధరలు పెంచింది. దీనిపై విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి.ఈ ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మే 15 వరకు లీటర్ పెట్రోల్‌పై మయన్మార్ 89.7% వరకూ, లీటర్ డీజిల్‌పై 112.7% వరకూ ధరలు పెంచింది. ప్రపంచంలో ఇదే అత్యధిక పెంపు. ఇది గ్లోబల్ సరఫరాచైన్ కల్తీ, స్థానిక పాలనా వ్యవహారాలు లేదా కరెన్సీ సంక్షోభాల సంక్లిష్ట క్రియాచక్రాల ఫలితం కావచ్చు. చిన్న మార్కెట్లలో ఈ రకమైన భారీ ఒత్తిడి వాళ్ల ఆర్థిక వ్యవస్థలను నేలమాట చేస్తుంది. ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు దూకుడు, సరుకుల ధరలు అనూహ్యంగా పెరగటం, సాధ్యమైన సామాజిక అసంతృప్తికి కారణమవుతుంది.మన దాయాది దేశం పాకిస్తాన్‌లో పెట్రోల్ ధరలు 54.9 శాతం, డీజిల్ ధరలు 44.9 శాతం పెరిగాయి. మయన్మార్ తర్వాత పాకిస్తాన్‌లోనే గరిష్టంగా పెరిగింది. ఇక యూఏఈలో 52.4% (పెట్రోల్), 86.1% (డీజిల్) పెంపు, సాధారణంగా ఆయా దేశాల్లోని సబ్సిడీ తగ్గింపు లేదా గ్లోబల్ పెట్రోల్ వాహక ధరల ప్రభావం సూచిస్తుంది. అమెరికా వంటి పెద్ద మార్కెట్లలో పెట్రోల్ 44.5%, డీజిల్ 48.1% పెరగడం అనేది అంతర్జాతీయ పరిస్థితులకు అద్దం పడుతోంది. చైనా, ఫ్రాన్స్ నుంచి మధ్యంతర స్థాయిల వరకు చైనా (పెట్రోల్ 21.7%, డీజిల్ 23.7%), ఫ్రాన్స్ (పెట్రోల్ 20.9%, డీజిల్ 31%)లో మధ్యస్థాయిలో పెరగడం, వీరు ప్రపంచ ఆర్థిక సంక్షోభాల బరువును కొంత మినహాయించుకుని ఉన్నప్పటికీ ఇంకొంచెం బాధ్యత హామిలా ఉంటుందని చూపిస్తుంది. ఇవి ఉత్పత్తి కనెక్టెడ్ డిమాండ్ మార్పులు, సంచార విధానాల తాత్కాలిక అనీయతలతో కూడా రెట్టింపు కాదు.భారతంలో పెట్రోల్ ధర 4.2%, డీజిల్ 4.4% తక్కువగా కనిపిస్తుంది. ప్రభుత్వ సబ్సిడీలు లేదా పండిత కార్డుల ద్వారా ధరల నియంత్రణ కొనసాగడం. పౌర వాహనుల పై మోతాదులో డిమాండ్ పెరుగుదల కాకపోవడం లేదా స్థానిక మద్దతు విధానాలు.లేదా కరెన్సీ వాల్యూమ్స్, పర్థిత రిఫైనరీ అవుట్‌పుట్ పరిస్థితులు తాత్కాలికంగా భారత ధరలను వశీకరించినట్లై ఉంటుంది.

## మమతా రూపొందించిన ఫుట్‌బాల్ శిల్పం.. కూల్చేసిన బీజేపీ ప్రభుత్వం



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతాబెనర్జీ స్వయంగా రూపొందించిన భారీ ఫుట్‌బాట్ శిల్పాన్ని బీజేపీ ప్రభుత్వం కూల్చివేసింది. కోల్‌కతాలోని ప్రసిద్ధ సాల్ట్ లేక్ స్టేడియానికి గుర్తింపుగా ఉన్న ఈశిల్పం ధ్వంసం కావడం చూసి స్థానికులు నివ్వెరపోయారు. మమతా బెనర్జీ ఆలోచనతో రూపొందించిన ఆశిల్పాన్ని 2017లో ఫీఫా అండర్-17 ప్రపంచ కప్‌కు ముందు ఏర్పాటు చేశారు. గత టీఎంసీ ప్రభుత్వపు చిహ్నమైన 'బిస్వా బంగ్లా' లోగో కూడా కూడా దీనిపై ఉన్నది.కాగా, మొండెంపై ఫుట్‌బాల్ ఉన్న ఈ స్టాట్యూపై పలు విమర్శలు కూడా వచ్చాయి. దీనిని ఆవిష్కరించినప్పటి నుంచి వివాదాస్పదంగా మారింది. ఈ విచిత్ర డిజైన్‌ను పలువురు ఫుట్‌బాల్ అభిమానులు ప్రశ్నించారు. అయినప్పటికీ అనేక ప్రతిష్టాత్మక ఫుట్‌బాల్ టోర్నీలకు ఆతిథ్యం ఇచ్చిన ఈ స్టేడియానికి ఒక గుర్తింపుగా అది నిలిచింది.

మరోవైపు బెంగాల్‌లో బీజేపీ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారి, ఆ మరునాడే ఈ నిర్మాణాన్ని తొలగిస్తామని ప్రకటించారు. క్రీడల మంత్రి నిసిత్ ప్రమాణిక్ కూడా ఈ విషయాన్ని పునరుద్ఘాటించారు.

ప్రఖ్యాతస్టేడియం సౌందర్యానికి ఆ 'వికృతమైన' నిర్మాణం ఏమాత్రంతగినదికాదని వ్యాఖ్యానిం చారు. ఈ నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వం ఈశిల్పాన్ని కూల్చివేసింది. ఇటీవల ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ఆతిథ్యం ఇచ్చిన సాల్ట్ లేక్ స్టేడియం వీవీఐపీ గేటు సమీపంలో ఉన్నఈ శిల్పాన్ని ఉదయం తొలగించడం చూసి స్థానికులు ఆశ్చర్యపోయారు. 'సాల్ట్‌లేక్ స్టేడియం ముందున్న ఆ అసహ్యకరమైన నిర్మాణం గుర్తుందా? మాటిచ్చినట్లుగానే దానిని తొలగించాం' అని బీజేపీ నాయకురాలు కీయా ఘోష్ ట్వీట్ చేశారు.

## వంటగ్యాస్ కొరతపై హోటల్స్ యజమానుల ఆందోళన

### ఆర్థిక మంత్రి పయ్యావులతో కలసి చర్చలు
### ఆంక్షలతో హోటల్స్ నడిపేందుకు సిద్ధమని వెల్లడి
### నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి

అమరావతి: రాష్ట్రంలో వంటగ్యాస్ కొరత తీవ్రమవుతున్న నేపథ్యంలో విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అమరావతిలోని సచివాలయంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. గ్యాస్ కొరత కారణంగా హోటల్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన పలు కీలక చర్యలపై చర్చించారు. విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్యాస్ పొదుపు కోసం తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ పలు ప్రతిపాదనలు మంత్రి ముందు ఉంచారు. గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు హోటళ్ల పనివేళలను కుదించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి హోటళ్లకు సెలవు దినంగా ప్రకటిస్తే గ్యాస్ పొదుపునకు అవకాశం ఉంటుందని సూచించారు. రెస్టారెంట్లలో లభించే మెనూను కుదించాలని, అలాగే ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ వ్యాపారాన్ని నియంత్రించడం ద్వారా గ్యాస్ వినియోగాన్ని అదుపు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం రెస్టారెంట్లకు కేవలం 75శాతం మాత్రమే గ్యాస్ సరఫరా జరుగుతోందని, హోటళ్లకు ఇచ్చే కోటా గ్యాస్ మరో రెండు రోజుల్లో పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ ÷వ్ స్టార్ హోటల్స్ ప్రెసిడెంట్ స్వామి మాట్లాడుతూ, ÷వ్ స్టార్ హోటళ్లకు మరో 5 నెలల వరకు సరిపడా అఔఉ గ్యాస్ కనెక్షన్ ఉందని తెలిపారు. అయితే, సాధారణ హోటళ్లు మూతపడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హోటల్ యజమానుల సమస్యలను విన్న మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందించారు. అన్ని హోటళ్లు ఒకేసారి కాకుండా, ప్రాంతాల వారీగా షెడ్యూల్ ప్రకారం తెరిచి ఉంచేలా ఆలోచన చేయాలని మంత్రి సూచించారు.

## వైఎస్ రాజారెడ్డి అరచకాలు అన్నీఇన్నీకావు

### జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ అనకాపల్లి ఎంపి సిఎం రమేశ్

అమరావతి, : పులివెందులలో వైఎస్ రాజారెడ్డి చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ చెప్పుకొచ్చారు. వైఎస్ ఎలా చనిపోయారో అందరికీ తెలుసునని... ఈ విషయంలో జగన్ సెల్ఫ్ గోల్ వేసుకున్నారని సెటైర్లు గుప్పించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి రాజారెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రౌడీషీట్ ఉందని విమర్శించారు. ఓ కులాన్ని అడ్డం పెట్టుకుని దొంగతనాలు చేయించి డబ్బు గడించిన చరిత్ర రాజారెడ్డిదని ఎద్దేవా చేశారు. అమరావతి వేదికగా మీడియాతో ఎంపీ రమేశ్ మాట్లాడారు. ఓ మైన్ ఓనర్‌ను అంతమొందించి రాజారెడ్డి గనులు దక్కించుకుని ధనవంతుడయ్యారని విమర్శించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మరణాన్ని, మాజీ మంత్రి వివేకారెడ్డి మరణాన్ని జగన్ వేరేలాగా చిత్రీకరిస్తున్నారని ఎంపీ రమేశ్ అన్నారు. వివేకా హత్య కేసులో జగన్ హస్తం ఉందా..?, లేదా..? అనేది ఓపెన్ పోల్ పెట్టాలని సవాల్ చేశారు. ఈ కేసుతో జగన్‌కి సంబంధం లేదని వస్తే తాను రాజకీయాలు వదిలేస్తానని ఛాలెంజ్ చేశారు. ప్రజలకు జగన్ హత్యా రాజకీయాల గురించి తెలిసిపోయిందని.. అందుకే ఆయన ఇప్పుడు తాను మంచివాడిని అని చెబుతున్నారని అన్నారు. వివేకా కేసులో సీబీఐ విచారణ చేసి భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసిందని ప్రస్తావించారు. ఎస్టీ కులాన్ని అడ్డుపెట్టుకుని రాజారెడ్డి దోపిడీలు చేశారని.. ఇలా పోలీసుల రికార్డుల్లో కూడా ఉందని గుర్తుచేశారు. పులివెందులలో పార్నపల్లి గ్రామంలో రాజారెడ్డి చేసిన అకృత్యాలకు ఇంకా సజీవ సాక్షులు ఉన్నారని చెప్పుకొచ్చారు. రాజారెడ్డి ఎందరినో రాజకీయ లబ్ధి కోసం హత్య రాజకీయాలు చేశారని ఆరోపించారు. రాజారెడ్డిని హత్య చేసింది ఆయన వల్ల ఇబ్బంది పడిన బాధితులేనని చెప్పుకొచ్చారు.

# బడులలో అసంపూర్తి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలి

**- నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ లను బ్లాక్ లిస్టులో పెడతాం - వారం రోజుల్లోపు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలి - సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**



**నిజామాబాద్, ఆగస్టు 17 ( ప్రజాగళం ప్రతినిధి )** ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చేందుకు వీలుగా చేపట్టిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని స్టేట్ చాంబర్ లో సోమవారం ఆయన కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి వివిధ శాఖల పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న అసంపూర్తి పనులను గుర్తించి, విద్యార్థులు సంఖ్య, స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎక్కడ కూడా తాగునీరు, టాయిలెట్స్ వంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. విద్యార్థులు ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడకూడదని, నూటికి నూరు శాతం పనులు నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ లను బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల విషయమై ఉన్నతాధికారులను సంప్రదించి మంజూరు చేయిస్తానని తెలిపారు. అయితే పనులను పూర్తి చేయించే విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, విద్యార్థులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని హితవు పలికారు. మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణాలు, మరమ్మతుల కోసం వీబీజీరాంజీ పథకం కింద ప్రతిపాదనలు పంపాలని, నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు వారం రోజుల్లోపు ఏకరూప దుస్తులు (యూనిఫాంలు) పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా యూనిఫాంలను వేగవంతంగా కుట్టించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. ఉపాధ్యాయుల కొరత నెలకొని ఉన్న బడులలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బోధకులను ఏర్పాటు చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించేలా కృషి చేయాలన్నారు. పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షిస్తూ, డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత మంది నుండి ఏమేరకు బకాయిలు రాబట్టగలిగారు, ఇంకా ఎంత మంది సీ.ఎం.ఆర్ కు సంబంధించిన బకాయిలు చెల్లించేందుకు సుముఖంగా ఉన్నారు తదితర వివరాలను ఆరా తీశారు. బకాయిలు చెల్లించని మిల్లర్లకు నోటీసులు జారీ చేసి, రెవెన్యూ రికవరీ యాక్టు కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పంచాయతీ శాఖ పనితీరును సమీక్షిస్తూ, ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం పనులు, తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా రోజువారీగా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోనూ ఇంటింటి చెత్తను వెంటదివెంట తరలించేందుకు వీలుగా డంపింగ్ యార్డ్ మల్టిపుల్ పాయింట్స్ ను ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు సూచించారు. సమీక్షా సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, డీ.ఈ.ఓ అశోక్, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్వర్డ్ బ్లాక్‌లో భారీగా చేరికలు



**పెద్దపల్లి, ఆగస్టు 17 ( నీఘానేత్రం ప్రతినిధి):**పెద్దపల్లి పట్టణంలోని బండారి కుంట 19వ వార్డుకు చెందిన పలువురు యువకులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. కుక్క శ్రావణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇస్తూ..19వ వార్డుకు చెందిన మహమ్మద్ షఫీ (మార్కెట్) తన యూత్ సభ్యులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరారు. కొలిపాక శ్రీనివాస్ నాయకత్వంలో పార్టీ కోసం పనిచేస్తామని వారు తెలిపారు.చేరికల సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాలన్నీ ఐక్యంగా నిలిస్తే రాజ్యాధికారం సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుక్క కనకరాజు, పేర్క సాగర్, మెహారాజ్, కుక్క చరణ్, మాచర్ల సాగర్, పేర్క సాయి నరేష్, శ్రావణ్, సృజిత్, గనీ, విజయ్, శ్రీనాథ్, తిరుమల్, నవాబ్, ఎండీ గౌస్, ఇంతియాజ్ ఖాన్, ఎండీ అహ్మద్, ఎండీ సోను, షకీల్, ఆఫీజు, చంద్ పాషా, నవీద్ హజార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బీఎస్‌కే కార్యక్రమంపై డీఎంహెచ్ఓ సమీక్ష – విద్యార్థుల ఆరోగ్య పరీక్షలకు ప్రాధాన్యం


**- విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు నిరంతర వైద్య సేవలు**





**నిజామాబాద్ సిటీ, ఆగస్ట్ 17, ప్రజాగళం:**జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమంను జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ గారు ఈరోజు వైద్యాధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్షించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ మొబైల్ హెల్త్ టీమ్లు జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు మరియు అంగన్వాడి సెంటర్లలో సంవత్సరానికి రెండుసార్లు ఆరు నెలలకు ఒకసారి పాఠశాల విద్యార్థుల ఆరోగ్యాన్ని పరీక్షించి, చికిత్స అందించి, ప్రత్యేక వైద్య సేవల కోసం అనారోగ్య విద్యార్థులను నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గల డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ నకు క్రమం తప్పకుండా రిఫర్ చేయాలని, రిఫర్ చేసిన విద్యార్థులను తరచూ ఏఎన్ఎంలు ఆశాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల చేత ఫాలో అప్ చేయాలన్నారు. మొబైల్ హెల్త్ టీం లో ఉన్నటువంటి సభ్యులందరికీ వైద్యాధికారి టీం లీడర్గా వ్యవహరిస్తూ ప్రతిరోజు వరి ప్రణాళిక కనుగుణంగా సమయానికి పాఠశాలలను గాని అంగన్వాడీ సెంటర్లను గాని సందర్శించి విద్యార్థులందరినీ వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించిన తర్వాత వెళ్లాలన్నారు. ఒకవేళ ఏదైనా పాఠశాలలో బాలబాలికల సంఖ్య ఎక్కువగా ఉన్నచో రెండు రోజులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. పాఠశాల కానీ అంగన్వాడి సెంటర్ కు కానీ వెళ్లేముందు ముందు రోజు వారికి సమాచారాన్ని అందించాలని, ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన తర్వాత ఏ వ్యాధితో బాధపడేవారు ఎంతమంది ఉన్నారు అని వారి సందర్శన రిజిస్టర్ లో నమోదు చేయాలని, రికార్డుల్లో ఎంట్రీ చేయాలన్నారు. కేవలం హైట్ వెయిట్ మాత్రమే కాకుండా బిఎంఐ క్యాలిక్యులేషన్, అబ్స్ట్రాక్ట్ కూడా వ్రాయాలన్నారు. సామ్ ,మామ్ చిల్డ్రన్స్ ను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఉన్న న్యూట్రిషన్ సెంటర్ కు పంపించి 15 రోజులు ఉండి చికిత్స తీసుకునే లాగా మోటివేషన్ చేయాలన్నారు, అప్పుడు మాత్రమే పోషకాహార లోక సమస్యలు తగ్గించవచ్చు అన్నారు. క్యాన్సర్ కేసులు చికిత్స తీసుకుంటున్న వాటిని గుర్తించి డైలీ క్యాన్సర్ కేర్ సెంటర్ కు రిఫర్ చేయాలన్నారు. అనుమానిత క్యాన్సర్ కేసులు అన్నింటిని ఆశాలు ఏఎన్ఎంలు మరియు ఆర్బిఎస్కే సిబ్బంది ద్వారా డైలీ క్యాన్సర్ కేర్ సెంటర్కు ఫ్రిఫర్ చేయాలన్నారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించి విద్యార్థుల్లో ఎవరిలో అయినా అసాధారణ నడవడిక, ఒంటరితనం, ఈ కేసులు ఎక్కడుంది వ్యసనాలకు బానిస కావడం, గంజాయి టొబాకో లాంటి వాటికి అలవాటు పడడం, డ్రగ్స్ ను తీసుకోవడం లాంటి దురాలవాట్లకు బానిస అయిన వారిని గుర్తించే డిస్టిక్ మెంటల్ హెల్త్ ఆఫీసర్ కు 14416 అనే టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందించడం, సమస్యలకు పరిష్కారం జిల్లా సైకియాట్రిస్ట్ వైద్యుల చేత తెలుసుకోని చికిత్స తీసుకోవాలన్నారు. క్యాన్సర్ నోటిఫియబుల్ వ్యాధి అయినందున ప్రతి ఆశ ఏఎన్ఎం వారి సబ్ సెంటర్ పరిధిలో జూష్ట్రషె వైద్యులు వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో లైన్ లిస్టు ఉంచుకోవాల న్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆర్బీఎస్కే టీం ల ద్వారా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిరంతరం చేయాలని, తద్వారా విద్యార్థుల్లో శారీరక మానసిక ఆరోగ్యం బలపడి విద్యా నైపుణ్యాలు వృద్ధి చెందుతాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ అశోక్, జిల్లా ఉపా వైద్యాధికారులు డాక్టర్ సికందర్ నాయక్, డాక్టర్ విద్య మేడం, డాక్టర్ రవీందర్, ఎం సి హెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవ్య, డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ, డిస్టిక్ క్యాన్సర్ కేర్ ఒ పాలిఏ టివ్ కేర్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, డి ఈ ఐ సి మేనేజర్ సచిన్, డిప్యూటీ డెమో దుర్గారావు, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు వివిధ ఆర్బీఎస్కే మొబైల్ టీమ్ల వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 18న జిల్లా ఇన్చార్జి మంత్రి రాక



**ఆసిఫాబాద్ రూరల్,ఆగస్టు 17** : ఈ నెల 18వ తేదీన రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాకు పురానున్నారని అదనపు పి.ఎస్. టు మినిస్టర్ కాసుల నానిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేదీ ఉదయం 9.30 గంటల నుండి 11.30 గంటల వరకు జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని రన్ గ్రాండ్ బంక్వేట్ హాల్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అవగాహన కార్యక్రమానికి హాజరవుతారని, మధ్యాహ్నం 12 గంటలకు వాంకిడి మండల కేంద్రంలో వాంకిడి నుండి కాగజ్ నగర్ వరకు 8 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన హెచ్.ఎల్.బి. రోడ్ పనులకు శంకుస్థాపన చేస్తారని, మధ్యాహ్నం 12.45 గంటలకు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకంలో భాగంగా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, ఇందిరమ్మ ఇండ్ల 2వ విడతలో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తారని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

## మంత్రుల పర్యటన కోసంబందోబస్తు ఏర్పాట్లు



**పెద్దపల్లి, ఆగస్టు 17** :ఈ నెల 19 న మంత్రుల పర్యటన నేపథ్యంలో జూనియర్ కాలేజీ నందు బందోబస్తు ఏర్పాట్లు డిసిపి పెద్దపల్లి రాంరెడ్డి ఐపీఎస్ పరిశీలించడం జరిగింది. వారి వెంట ఏసిపి పెద్దపల్లి కృష్ణ ,సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు,ఎస్సై చంద్రకుమార్ లు ఉన్నారు.

# బోధన్ లో భక్తి శ్రద్ధలతో ఘనంగా నాగ పంచమి,గరుడ పంచమి వేడుకలు....ఆలయంలో ప్రత్యేక పూజలు...

**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 17:** (ప్రజా గళం)బోధన్ పట్టణంలోని 15వ వార్డులోగల ఏక చక్రేశ్వర నగర్ లో వెలసిన సంతాన నాగమ్మ ఆలయంలో సోమ వారం నాగ పంచమి,గరుడ పంచమి వేడుకలు భక్తిశ్ర ద్ధలతో ఘనంగా నిర్వహించారు.శ్రావణ మాసం తొలి సోమవారం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించగా,ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చా రు.భక్తులు పుట్టలో పాలు పోసి,నాగదేవతకు నైవేద్యా లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి దంప తులు,మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ప్రత్యేక పూజ ల్లో పాల్గొని సంతాన నాగమ్మ ఆశీస్సులు పొందారు. వీరితోపాటు బిఆర్ఎస్ కౌన్సిలర్లు మోబిన్,అజర్,లక్ష్మి కుమారుడు మున్నాలు,కాంగ్రెస్ కౌన్సిలర్ ఆదినారాయణ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.ఆర్ దేశాయ్, ఉపాధ్యక్షు లు విద్యాసాగర్, వీడీసీ అధ్యక్షులు గంగా ధర్ రావు పట్వారి పాల్గొన్నారు.అనంతరం అతిథుల వారి చేతుల మీదుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమా న్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ తూ ము పద్మవతి శరత్ రెడ్డి ప్రజలకు నాగ పంచమి,గరుడ పంచమి శుభాకాంక్షలు తెలిపారు.ఆలయ వ్యవస్థాప కులు వార్డ్ కౌన్సిలర్ గుమ్ముల అశోక్ రెడ్డి మాట్లాడు తూ..భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేసిన ట్లు తెలిపారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అతిథుల ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు రవి,రాజు,గణేష్,నారాయణ, సాయిరెడ్డి,నవీన్,సుభాష్,తానాజీ,మేరాజ్ తదితరు లు, భక్తులు పాల్గొన్నారు.



# నేడు సీఎం చేతుల మీదుగా హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కర ణ....

**- గౌడ సోదరులు,గీతా కార్మికులు పెద్దఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజవంతం చేయాలి...బోధన్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పి.గంగాధర్ గౌడ్ పిలుపు...**



**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 17: (ప్రజా గళం)**నిజామాబాద్ జిల్లా అలాగే బోధన్ డివిజన్ కల్లుగీత కార్మికులకులు,గౌడ సోదరులు ఈ నెల 18న మంగళ వారం హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ మీద బహుజన విప్లవకారుడు,పోరాటయోధుడు శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుంది అని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గౌడ సోదరులు గీతా కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాల ని బోధన్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పి.గంగాధర్ గౌడ్ పిలుపుని చ్చారు.ఈ సందర్భంగా అయన సోమవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిజి పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,నిజామాబాద్ మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్, బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు.ఈ సందర్భంగా గౌడ సోదరులు ఈ కార్యక్ర మానికి విచ్చేసి విజయవంతం చేయాలని అయన కోరారు. తెలంగాణ వచ్చిన పదేళ్ల కాలం నుండి రాష్ట్ర వ్యాప్త గౌడ సోదరులు,గీతా కార్మికులు హైదరాబాద్ ట్యాంక్ బండ్ మీద పాపన్న గౌడ్ విగ్రహం ఉండాలని ప్రభుత్వాలకు విన్నవించడం జరిగింది అని,ఇప్పుడు మన కళ,కోరిక నెరవేరబోతున్న సమయంలో ఆ కార్య క్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యతమనంద రిపై ఉన్నదని అన్నారు.తెలంగాణ టాడీ ట్యాపర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ యం.చంద్రశేఖర్ గౌడ్ఆదేశాల ప్రకారం కార్యక్రమానికి అందరు పెద్ద ఎత్తునత రలిరావాలని పి.గంగాధర్ గౌడ్ కోరారు.

# ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరిస్తాం

**- పోలీస్ ప్రజావాణికి 31 ఫిర్యాదులు**

**- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి**



**నిజామాబాద్ క్రైమ్ ఆగస్టు 17 (ప్రజా గళం)** ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరిస్తామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య స్పష్టం చేశారు.. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామన్నారు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై 31 ఫిర్యాదు లను స్వీకరించారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- కలెక్టర్ భవేష్ మిశ్రా - ప్రజావాణికి 80 ఫిర్యాదులు**



**నిజామాబాద్, ఆగస్టు 17 ( ప్రజా గళం ప్రతినిధి )** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారుల ను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, ట్రైనీ ఆర్డీఓ సందీప్, రూరల్ ఎస్.హెచ్.ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

## - కళ్యాణ లక్ష్మి చెక్ తో పాటు తులం బంగారం తక్షణమే ఇవ్వాలి - ఈ ప్రభుత్వం పాలనలో పూర్తిగా వైఫల్యం చెందింది
## - మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వాఖ్యలే అందుకు నిదర్శనం - మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**నిజామాబాద్ ఆగస్టు 17 (ప్రజా గళం ప్రతినిధి )**నిరుపేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యాన్ని అవలంబిస్తుందని మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ఆక్షేపించారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా నిర్వీర్యం చేస్తోందని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వశీ కళ్యాణ లక్ష్మి పథకం రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను నిరసిస్తూ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రశాంత్ రెడ్డి ప్రసంగించారు. అనంతరం ప్రజల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మహిళలతో కలిసి తహసీల్దార్ కు అందజేశారు.పేదింటి ఆడబిడ్డల వివాహ భారం తగ్గించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తెలంగాణలో లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచాయని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు.ఈ పథకాలు గత పదేళ్లుగా విజయవంతంగా అమలవుతున్నప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వం వారి అనుకూలమైన వ్యక్తి తో కోర్టులో కేసు వేయించి ఈ పథకాన్ని రద్దు చేయాలన్న కుట్రలు చేస్తుందని మండిపడ్డారు.కోర్టు కేసుల పేరుతో కాలయాపన చేయకుండా "ఈ పథకాలను కొనసాగిస్తామని ప్రభుత్వం కోర్టులో స్పష్టమైన అఫిడవిట్ ఎందుకు దాఖలు చేయడం లేదు?" అని ఆయన ప్రశ్నించారు.వచ్చే విచారణలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగిస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల వివాహాలకు దాదాపు ?13 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించిన కేసీఆర్ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు మేనమామలా అండగా నిలిచిందని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మి ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించిందని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.కళ్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న ప్రతి అర్హురాలికి ఎన్నికల హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.బాల్కొండ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న సుమారు 500 మంది,ఈ ప్రభుత్వం వచ్చాక వివాహాలు చేసుకుని అర్హత పొందిన మరో 4,500 మందితో కలిపి దాదాపు 5,000 మంది ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వాల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు.అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.హామీలు ఇచ్చి ఓట్లు తీసుకోవడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరిచిపోవడం ప్రజలను మోసం చేయడమే" అని విమర్శించారు.రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిగా చేస్తామని హామీ ఇచ్చి, అనేక మంది రైతులకు ఇంకా పూర్తి ప్రయోజనం అందలేదని, ఎకరానికి ?15,000 రైతు భరోసా హామీని అమలు చేయాలని, రైతులకు సకాలంలో ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో గృహ విద్యుత్ సరఫరాలోనూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం మొత్తం భూములు దోచుకుంటుంటే ఇక్కడ నియోజకవర్గం లో ప్రభుత్వ కార్యాలయాలను కాంగ్రెస్ కార్యకర్తలు పంచుకొని దోచుకుంటానున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి డబ్బులు దోచుకోవడం పై శ్రద్ధ పెట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది అనడానికి మీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వాఖ్యలు నిదర్శనం అని ఎమ్మెల్యే అన్నారు.తహశీల్దార్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో అధికార పార్టీకి చెందిన నాయకులు, పైరవీకారుల జోక్యం పెరిగిందని విమర్శించారు.నియోజకవర్గాల్లో ఇసుక, మొరం, గుట్టలు వంటి సహజ వనరుల దుర్వినియోగం జరుగుతోందని వేముల ఆరోపించారు.ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేసే కేంద్రాలుగా ఉండాలి తప్ప, రాజకీయ పైరవీలకు వేదికలుగా మారకూడదని స్పష్టం చేశారు.పేదల హక్కులు అడిగితే లాఠీచార్జీ చేయడం సరికాదని,కళ్యాణలక్ష్మి, తులం బంగారం వంటి హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కేసులు పెట్టారని వేముల అన్నారు.కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి.కోర్టులో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, పథకాల కొనసాగింపుపై అఫిడవిట్ దాఖలు చేయాలన్నారు.ఎన్నికల హామీ మేరకు కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం అందించాలన్నారు.పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల సంక్షేమాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా తన ఎన్నికల హామీలను అమలు చేసి, పేదల సంక్షేమ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.కళ్యాణలక్ష్మి సహా పేదల హక్కులను కాపాడే వరకు పోరాటం ఆగదని, ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసే కుట్ర

## - హైకోర్టు తీర్పును సాకుగా చూపి ఆడబిడ్డలకు అన్యాయం చేస్తున్న సర్కారు
## - సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నేతల నిరసన




**నిజామాబాద్ సిటీ ఆగస్టు 17 (ప్రజాగళం )** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చౌక్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు ప్రతీకగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. హైకోర్టు తీర్పును సాకుగా చూపుతూ లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలను రద్దు చేసే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పేద కుటుంబాల్లో ఆడబిడ్డ వివాహం ఎంతటి ఆర్థిక భారంగా మారుతుందో గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 అక్టోబర్ 2న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని గుర్తుచేశారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందించారని, కరోనా వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలో కూడా కళ్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగిస్తూ పేద కుటుంబాలకు భరోసా కల్పించారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మితో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి, ఈ పథకాన్ని రద్దు చేసే కుట్రకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. ఎన్నికల హామీ ప్రకారం తులం బంగారం కోసం ఆడబిడ్డలు, వారి కుటుంబాలు ప్రశ్నిస్తుండటంతో ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పథకాన్నే ఎత్తివేయాలని చూస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి పరిస్థితి దారుణంగా మారిందని, అర్హత ఉన్న అనేక మంది లబ్ధిదారులు పెళ్లిళ్లు పూర్తయి చాలా కాలం గడిచినా తమకు రావాల్సిన ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో పిల్లలు పుట్టేంత కాలం గడిచినా కళ్యాణ లక్ష్మి సాయం అందని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.హైకోర్టు నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం ఎందుకు కౌంటర్ దాఖలు చేయకపోవడం కుట్రలో భాగమేనన్నారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం తన వాదనను బలంగా వినిపించాల్సిన బాధ్యత సర్కారుపై ఉందన్నారు.ముఖ్యమంత్రి, మంత్రులకు సంబంధించిన వివిధ కేసులు, అవినీతి ఆరోపణలు, ఇతర అంశాల్లో ప్రైవేటు న్యాయవాదులను భారీ మొత్తాలు చెల్లించి నియమించుకునే ప్రభుత్వం, పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి పథకాన్ని కాపాడేందుకు మాత్రం ఎందుకు సమర్థవంతంగా న్యాయపోరాటం చేయలేదని ఆరోపించారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కేవలం ప్రభుత్వ పథకాలు మాత్రమే కాదని, తెలంగాణలోని పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవం, భవిష్యత్తు, కుటుంబాలకు ఆర్థిక భరోసాతో ముడిపడిన సంక్షేమ కార్యక్రమాలని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రాజకీయ కక్ష సాధింపులను పక్కనపెట్టి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిస్థాయిలో కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, తులం బంగారం హామీని నిలబెట్టుకోవాలని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయకూడదని బీఆర్ఎస్ పార్టీ స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్,మాజీ నుడా చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, సత్య ప్రకాష్,నవీద్ ఇక్బాల్,అబ్దుల్ మతీన్, జగత్ రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ కోసం రెంజల్‌లో బిఆర్ ఎస్ రాస్తారోకో....

## - కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకా ల ను కొనసాగించాలని తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత....



**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 17:** (ప్రజా గళం)బోధన్ నియోజకవర్గం రెంజల్ మండల కేంద్రంలో కల్యా ణ లక్ష్మి,షాదిమూభారక్ పథకాలను యధావిధిగా కొన సాగించాలి అని,డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు .రెంజల్ మండలంలోని వివిధ గ్రామాలనుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చి తహసీ ల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ఎత్తివేసే ఆలోచనలో ఉందని ఆరోపిస్తూ,పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ రెంజల్,నవీపేట్ మండలాల కమిటీల ఆధ్వర్యంలో రెంజెల్ తహసీల్దార్ శ్రావణ్ కు వినతిప త్రం అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకు లు మాట్లాడుతూ,పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయ కూడదని అన్నారు.పథకాలను కొనసాగిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వికార్ పాషా,మండల,వివిధ గ్రామాల టీఆర్ఎస్ నాయకులు రాస్తారోకోలో పాల్గొన్నారు.

# బోధన్- నిజామాబాద్ ప్రధాన రహదారిపై గుంతలు, పొంచి ఉన్న ప్రమాదం....

## - ఇదే పరిస్థితి ఎడపల్లి--మంగ ళ్‌పాడ్,కుర్నాపల్లి వెళ్ళు రోడ్లపై భారీ గుంతలు...ప్రమా దాలు ఎదుర్కొంటున్న వాహనదారులు....చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు....ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు,వాహనదారులు.....



**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 17:** (ప్రజా గళం)నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం ఎడపల్లి మండల కేంద్రం నుంచి మంగళ్‌పాడ్,కుర్నాపల్లి గ్రామా ల మీదుగా వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు.ఈ రహదారి పై ప్రమాదం పొంచి ఉంద ని ప్రజలు తెలిపారు.ఎడపల్లి గ్రామం నుండి కుర్నాపల్లి గ్రామం వరకు రహదారిపై అడుగడుగునా భారీ గుంత లు ఏర్పడి,వర్షం కురిసిన సమయంలో అవి నీటితో నిండిపోవ డంతో గుంతలలోతు తెలియక వాహనదా రులు ప్రమాదాలకు గురవుతున్నారు.రహదారి మీదు గా ద్విచక్ర వాహనదారులు రాత్రి వేళలో ప్రమాదంకు గురయ్యే పరిస్థితి నెలకొంది అని వాహదారులు వాపో తున్నారు.సంబంధిత అధికారులు చోద్యం చూస్తుండ టంతో వాహనదారులు ప్రమాదాలు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొందని మండిపడుతున్నారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఈ రహదారిపై ప్రయాణించేం దుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రహదారి దెబ్బతినడంతో వాహనాలను నెమ్మదిగా నడపాల్సి వస్తుండటంతో ప్రయాణ సమ యం కూడా పెరుగుతోం ది.రాత్రి వేళల్లో గుంతలు స్పష్టంగా కనిపించకపోవడం తో ప్రమాదాల ముప్పు మరింత ఎక్కువగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. మంగళ్‌పాడ్, కుర్నాపల్లి గ్రామాలకు రాకపోకలకు ఈ రహదారి ప్రధాన మార్గం కావడంతో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు,రైతులు,విద్యార్థులు,ఉద్యోగులు, వాహనదారు లు దీనిపై ప్రయాణిస్తున్నారు.రహదారి పరిస్థితి అధ్వాన్నంగా మారడంతో అత్యవ సర పనుల కోసం వెళ్లే ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎడపల్లి మండలంలో అన్ని గ్రామాలలో రోడ్లు గుంతల మయంగా మారాయని ప్రజలు తెలిపారు. అలాగే బోధన్ --నిజామాబాద్ ప్రధాన రహదారి పొడుగునా ప్రమాదాలు పొంచి ఉన్నాయి.గుంతల్లో నీళ్లు నిండి అవి కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు.రోడ్లపై నే వర్షపు నీరు నిలిచి చెరువులు,కాలువలను తలపిస్తున్నాయి.బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారి వెడల్పు కూడా సక్రమం గా జరుగకపోవడం వల్ల పలు చోట్ల యాక్సిడెంట్ లు జరిగి మృత్యువు పాలవుతున్నారని వాహనదారులు పేర్కొంటున్నారు.నిత్యం జిల్లా అధికారులు,ప్రజా ప్రతిని ధులు,రాకపోకలు సాగిస్తున్నా వారికి కనిపించడం లేదా అంటూ వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై నామమాత్రపు ప్యాచ్ వర్కు చేయించి అధికా రులు చేతులు దులుపుకుంటున్నారని ఆరోపిస్తున్నా రు.రోడ్లపై ఏర్పడిన గుంతలు మర మ్మత్తులు చేపట్టాల ని,అలాగే రోడ్లపై పై నిలుస్తున్న నీరు నిలవకుండా చర్య లు తీసుకోవాలని ప్రజలు,వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.


# కల్దుర్కిలో ఘనంగా అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి వేడుకలు....



**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 17:** (ప్రజా గళం)బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో భారతరత్న,మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అటల్ బిహారి వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.భారత రాజకీయాల్లో వాజపేయి చూపిన దార్శనికత,నైతిక విలువలు,దేశాభివృద్ధి పట్ల ఆయన అంకితభావాన్ని నాయకులు స్మరించుకున్నారు. పోఖ్రాన్-2 అణు పరీక్షలతో దేశ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు,మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన అందించిన సేవలు దేశ చరిత్ర లో ప్రత్యేక స్థానాన్ని సంపాదిం చుకున్నారని పేర్కొన్నారు.కవి, వక్తగా కూడా వాజపేయి విశిష్ట గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన సిద్ధాంతా లు,ఆదర్శా లు,దేశసేవా స్ఫూర్తిని భావితరాలకు అందిం చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ జ్యోతి శంకర్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు న్యాలం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వెంకటేష్,బీజేపీ సీనియర్ నాయకులు లచ్చప్ప,భాస్క ర్ రెడ్డి,రాజన్న,గంగాకిషన్,వార్డు సభ్యులు చంద్ర కాంత్,రామ్ జీ,మల్లు గోండ,అశోక్,రాజు, కార్యకర్తలు అశోక్ పటేల్, రాములు, చందు ,సాయిలు, మాధవరావు సాయి,రచప్ప తదితరులు పాల్గొన్నారు.

# నాగుల పంచమి సందర్భంగా ఇందూరు గోసేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత గోపాల పంపిణీ

## - "జై గోమాత" నామస్మరణతో ఘనంగా నాగుల పంచమి వేడుకలు --- భక్తులకు ఉచిత ఆవు పాలు పంపిణీ



**నిజామాబాద్ సిటీ, ఆగస్టు 17, ప్రజాగళం:**నాగుల పంచమి పర్వదినం సందర్భంగా సోమవారం బొబ్బిలి వీధి చీర్ హనుమాన్ ఆలయం ప్రాంగణంలో ఇందూరు గోసేవ సమితి సహకారంతో ఉచిత ఆవు పాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి రామ కృష్ణ దంపతులు జై గోమాత జై జై గోమాత నామ స్మరణ చేస్తూ మహిళలకు భక్తులకు పాలు పంపిణీ చేసి ప్రారంభించారు.నాగుల పంచమి పర్వదినం అందరికి శుభ లాభాలు సౌభాగ్యాలు ప్రసాదించాలని కోరారు. సుమారు 30 లీటర్ల పాలు ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలోని నాగ దేవత రాజ రాజేశ్వర స్వామి చీర్ హనుమాన్ మహా సింధూరం గణపతి లకు ప్రత్యేక పూజలు చేసి మహా హారతి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆకుల ప్రసాద్ బొబ్బిలి నర్సయ్య వేద పండితులు బ్రహ్మ శ్రీ జనగామ చంద్రశేఖర శర్మ కృష్ణ ఇప్పకాయల ప్రసాద్ భారీగా మహిళ భక్తులు తరలివచ్చి ఆవు పాలు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# బండారు పల్లి రహదారిలో పచ్చని స్వాగత వనంతో కలకలలాడుతోంది...

## - ప్రతి ఒక్కరు రహదారుల ఇరువై పుల మొక్కలు నాటి పచ్చని వాతావరణం కల్పించాలి



**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 17:** (ప్రజా గళం)బోధన్ మండలం బండారు పల్లి గ్రామానికి వెళ్లే రహ దారి పచ్చదనంతో ఆకట్టుకుంటోంది.రోడ్డుకు ఇరువై పులా నాటిన మొక్కలు ఏపుగా పెరిగి భారీ వృక్షాలుగా మారడంతో ఆ మార్గం పచ్చని స్వాగత వనాన్ని తలపి స్తోంది.ప్రయాణికులకు ఆహ్లాదాన్ని పంచుతున్న ఈ పచ్చని వాతావరణం గ్రామానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.మొక్కలను సంరక్షిస్తూ మరింత పచ్చదనం పెంపొందిస్తే రహదారి మరింత అందంగా మారుతుంద ని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఈ రహదారి పొడుగున ఉన్న పచ్చని వృక్షల మాదిరిగానే,నియోజక వర్గంలోని ప్రతి మండలంలో గ్రామాలలో రహదారులకు ఇరువైపుల మొక్కలు నాటి భారీ వృక్షలతో,పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com